రఘునాథపలి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వరలక్ష్మి

పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివి : ఎంపీపీ వరలక్ష్మి

రఘునాథపల్లి, నవంబర్ 13 : సమాజంలో పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన నూతన ప్రెస్‌క్లబ్ ప్రారంభానికి కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు మేకల రవీందర్ అధ్యక్షత వహించగా, ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ అంకింత భావంతో పని చేస్తున్న పాత్రికేయుల పాత్ర కీలకమన్నారు. ప్రజల సమస్యలను తమవిగా భావించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తున్న పాత్రికేయులు అభినందనీయులన్నారు. ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్, సర్పంచ్‌ల పోరం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, ఎంపీటీసీ పేర్నే ఉషా-రవి, కొయ్యాడ మల్లేశ్, కే యాదగిరి, మహేందర్‌రెడ్డి, కోళ్ల రవిగౌడ్, యాద రాములు, ఎండీ బాషుమియా, చంద్రబాబు, మల్లేశ్, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

బాధిత కుటుంబసభ్యులకు బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్, కుడా మాజీ డైరెక్టర్ యాదగిరి

వేలేరు, నవంబర్ 13 : మండలకేంద్రానికి చెందిన కూరపాటి వెంకట్రాజం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఆదివారం బాధిత కుటుంబసభ్యులను కుడా మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ బిల్లా యాదగిరి పరామర్శించారు. వెంకట్రాజం చిత్రపటానికి పూలమాల వేసి, నివాళుర్పించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. కొత్తకొండ ఆలయ డైరెక్టర్ ఎం శ్రీశైలం, పద్మశాలీ సంఘం గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, సంఘం నాయకులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు అనిల్, మహిపాల్, రాజయ్య, మల్లయ్య, సునీల్, రాజయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

చిల్పూరు, నవంబర్ 13 : మండలంలోని శ్రీ పతిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోలు రవి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పీ శ్రీధర్‌రావు, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ కొయ్యాడ రామదాసుగౌడ్, మాజీ చిల్పూరు మండలాధ్యక్షుడు గుర్రపు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రంగు రమేశ్ గౌడ్, మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణమూర్తి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్, పిట్టల కిష్టయ్య, పీ వెంకట్రాజం, బీ బాలరాజు, ఎం రజినీకాంత్, రొడ్డ అంజయ్య, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : నెల్లుట్ల బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో దీపావళి సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రఘునాథపల్లి : కడియం శ్రీహరిని కలిసిన నాయకులు

ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చాలి

- పార్టీలో చేరేవారికి సముచిత స్థానం
- కష్టించే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు
- జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

చిల్పూరు : శ్రీహరికి కడువా కప్పి మద్దతు తెలుపుతున్న నాయకులు

లింగాలఘనపురం, నవంబర్ 13 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికీ చేర్చాలని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నెల్లుట్ల పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన దీపావళి సంబురాల్లో, వడచర్లలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. నేలపోగుల నుంచి సర్పంచ్ దూసరి గణపతి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 59 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని వివిధ పార్టీలకు చెందిన యువకులు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి బీఆర్ఎస్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఈ మండలంలో భారీ మెజార్టీని కార్యకర్తలు తీసుకు రావాలన్నారు. కార్యకర్తలు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకెళ్లి ప్రతి ఓటూ బీఆర్ఎస్‌కే పడేలా ఓటర్లను చైతన్యపరచాలన్నారు. నియోజకవర్గంలోనే ఈ మండలం నుంచి భారీ మెజార్టీని తీసుకొచ్చి కడియంను గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్ష కార్యదర్శులు బస్వాగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, విండో అధ్యక్షుడు శ్రీశైలం, ఉపేందర్, నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, డీ గణపతి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, వంగ నాగరాజు, ఏదునూరి వీరన్న, దూసరి సోమనర్సయ్య, గుర్రం బాలరాజుగౌడ్, గొరిగె మల్లయ్య, కాటం కుమారస్వామి, బోయిని రాజు, ఆంజనేయులు, వీరస్వామి, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, గండి శ్రీనివాస్, గుగ్గిల్ల శ్రీనివాస్, వట్టిపెల్లి సంపత్, గండి సుఖేశ్, దామెర ప్రభాకర్, కడారి కృష్ణ, గండి యాదగిరి, డీ గణేశ్, రేగు అంజయ్య, బైరు వీరయ్య, దూసరి వెంకన్న, వంగ ఉప్పలయ్య, కడారి భాను, భరత్, దేవరాజు, ఆర్ శ్రీనువాస్, హరీశ్, కే గంగాధర్, విష్ణు, శ్రీహరి తదతరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతూ బీఆర్ఎస్‌లో చేరికలు

రఘునాథపల్లి : బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. జడ్పీటీసీ బొల్లం అజయ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, యూత్ జిల్లా నాయకులు కుర్ర కమలాకర్ ఆధ్వర్యంలో నిడిగొండ గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు హనుమకొండలోని కడియం శ్రీహరి నివాసంలో ఆయనను కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు కడియం శ్రీహరి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అదే విధంగా మం డలంలోని వెల్ది గ్రామానికి చెందిన జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్ రాసి, పాడిన పాటను కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం పార్టీలో చేరని నాయకులు మాట్లాడుతూ కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కడియంను కలిసిన వారిలో చెంచు రమేశ్, పెద్దగోని ఉప్పల్లయ్య, పెద్దగోని రాజు, కొర్ర కమలాకర్, రాసమల్ల కొమురయ్య, మడికంటి మధు, సింగపురం రవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికే కొండాపూర్ నాయకుల మద్దతు..

చిల్పూరు : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కొండాపూర్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో కొండాపూర్ సర్పంచ్ లోడెం రజితా రవీందర్, ఎంపీటీసీ ఐల్లమ్మాఎల్లయ్య, గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ వెళిశాల కనుకయ్య ఆధ్వర్యంలో కొండాపూర్ రజక సంఘం నాయకులు కలిశారు. కాగా, రజక సంఘం నాయకులు శ్రీహరికి మద్దతిస్తామని హామీ ఇచ్చారు. రజక సంఘం అధ్యక్షుడు వీ సతీశ్, ఉపాధ్యక్షుడు రవీందర్, కోశాధికారి శ్రీధర్, బీ హరీశ్, బీ రాజేశ్ పాల్గొన్నారు.

కడియం గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు

రఘునాథపల్లి, నవంబర్ 13 : స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బండి యాదగిరిగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కోమల్లలో సోమవారం పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కొత్తగా మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను గడుప గడుపకూ ఓటర్లకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. గ్రామ అధ్యక్షుడు పేరబోయిన రా జు, నాయకులు అన్నపురెడ్డి, రాములు, జంగిడి యాదగిరి, పేరబోయిన రవి, బీమనాథం చిరంజీవి, సుల్తాన్ నర్సింహ్మారెడ్డి, నర్ర అశోక్, మధుసూదన్, నీల సంపత్, హరీశ్, వేల్పుగొండ నర్సింహులు, మిరియాల శ్రీనివాస్, యూసఫ్, వంగపల్ల కుమార్ పాల్గొన్నారు.

కోమల్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

రఘునాథపల్లి, నవంబర్ 13 : మండంలోని నిడిగొండ గ్రామ శివారులోని బీఆర్ఎస్ జనగామ జిల్లా కార్యాలయంలో ఈ నెల 14న నేడు (మంగళవారం) బీఆర్ఎస్ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఉదయం 11.30 గంటలకు నిర్వహించే సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి హాజరవుతారని మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, రైతు కో ఆర్డినేటర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామ అధ్యక్షుడు, భూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు యువజన నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ పార్టీ శ్రేణులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేశ్ పిలుపునిచ్చారు.